



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
అక్టోబరు 5, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## గచ్చిబౌలిలోనే స్పోర్ట్స్ వర్సిటీ

### పీపీపీ విధానంలో ప్రత్యేక బోర్డుతో నిర్వహణ

- అన్ని స్టేడియాలు, మైదానాలు యూనివర్సిటీ పరిధిలోకే
- క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు
- జాతీయ, అంతర్జాతీయ విధానాల అధ్యయనంతో కొత్త విధానం
- ముసాయిదా విధానంపై చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలు
- రేపు ఢిల్లీకి సీఎం.. 2రోజులు అక్కడే ఉగ్రవాద నియంత్రణపై కేంద్రం
- నిర్వహించే సదస్సుకు హాజరు అధిష్ఠానం పెద్దలనూ కలిసే చాన్స్

హైదరాబాద్, అక్టోబరు 4 : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలోనే ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గచ్చిబౌలి స్టేడియం ప్రాంగణం 70 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, వివిధ క్రీడలకు సంబంధించి సదుపాయాలన్నీ ఇప్పటికే ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొన్ని మార్పులు చేస్తే సరిపోతుందని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో.. కొత్త స్పోర్ట్స్ పాలసీ ముసాయిదాపై చర్చించేందుకు అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా విశ్వవిద్యాలయాన్ని 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ'గా వ్యవహరించాలని సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ మోడల్‌లో నిర్వహించాలని చెప్పారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక బోర్డు ఏర్పాటు చేయాలని, యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండేలా చూడాలని అన్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీ ఉండాలని సీఎం అన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలను దృష్టిలో పెట్టుకొని అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దే రీతిలో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు. హై దరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న అన్ని స్టేడియాలు, క్రీడా మైదానాలను స్పోర్ట్స్ వర్సిటీ పరిధిలోకే తీసుకురావాలన్నారు. ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, ఓయూ యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రమ్‌లను ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని చెప్పారు.

**అత్యుత్తమ విధానాలతో క్రీడా పాలసీ..**

వివిధ క్రీడల్లో ప్రతిభ ఉన్న యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అధికారులు ఈ లక్ష్యానికి అనుగుణంగా అత్యుత్తమ విధానాలను క్రీడా పాలసీలో పొందుపరచాలని ఆదేశించారు. క్రీడాకారుల రెగ్యులర్ చదువులకు ఆటంకం కలగకుండా ఉండాలన్నారు. మన ప్రాంత భౌగోళిక పరిస్థితులకు అనుగుణమైన క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అంతర్జాతీయ స్థాయి కోచ్‌లను రప్పించి శిక్షణ అందజేయాలని

(మిగతా 2వ పేజీలో)





## 4 కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ విభజన

### వచ్చే ఎన్నికల నాటికి.. మహా నగరానికి నలుగురు మేయర్లు!

### రాజధాని దశ, దిశ మార్చేలా నిర్ణయాలు ::: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 4 : గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను (జీహెచ్ఎంసీ) వచ్చే ఎన్నికల నాటికి నాలుగు కార్పొరేషన్లుగా విభజిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. వచ్చే గ్రేటర్ ఎన్నికల నాటికి హైదరాబాద్ మహా నగరంలో నలుగురు మేయర్లు ఉంటారని ఆయన తెలిపారు. అసోచాం ఆధ్వర్యంలో హెచ్ఐసీసీ నోవాటెల్‌లో శుక్రవారం జరిగిన "అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్-2024"కు ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి.. రాష్ట్ర సుస్థిరాభివృద్ధి దిశగా ప్రగతిశీల

(మిగతా 2వ పేజీలో)



### సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు

- తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర సిట్‌తో విచారణకు సుప్రీంకోర్టు ఆదేశం
- ఐదుగురు సభ్యులతో స్వతంత్ర దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని సూచన
- సుప్రీంకోర్టు తీర్పుపై ఎక్స్ వేదికగా స్పందించిన చంద్రబాబు
- సిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు పేర్కొన్న ముఖ్యమంత్రి

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణ జరిపించడం మంచిదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్

(మిగతా 2వ పేజీలో)

## తిరుమల లడ్డూ కల్తీపై స్వతంత్ర సిట్

- ఐదుగురు సభ్యులతో ఏర్పాటు.. సుప్రీంకోర్టు నిర్ణయం
- సీబీఐ, రాష్ట్ర పోలీసు శాఖ నుంచి ఇద్దరేసి అధికారులు.. ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి మరొకరు
- పర్యవేక్షణ సీబీఐ డైరెక్టర్‌కు.. ద్విసభ్య ధర్మాసనం ఆదేశాలు
- రాష్ట్ర సిట్ అధికారుల విశ్వసనీయతను మేం శంకించడం లేదు
- భక్తుల్లో విశ్వాస కల్పనకే స్వతంత్ర దర్యాప్తు: సుప్రీం కోర్టు
- ఎన్‌డీడీబీ ల్యాబ్ నివేదిక ఆధారంగానే సీఎం మాట్లాడారు
- పంది కొవ్వు ఉందని అందులోనే ఉంది: ప్రభుత్వ లాయర్
- అది శాకాహార కొవ్వు అన్న వైవీ తరపు లాయర్
- కలుషిత ట్యాంకర్లను ఎలా అనుమతించారని ప్రశ్న
- గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం వచ్చాయన్న టీటీడీ



## 30మందికి పైగా నక్సల్స్ మృతి

### కాల్పులతో దద్దరిల్లిన అబూజ్‌మడ్ ఛత్తీస్‌గఢ్‌లో అతి భారీ ఎన్‌కౌంటర్



- ఏకే 47, ఎస్ఎల్ఆర్ తుపాకుల స్వాధీనం
- నెందూర్, తులతులి అడవుల్లో మావోయిస్టులు సమావేశమైనట్లు ఇంటెలిజెన్స్ సమాచారం
- 28 మంది నక్సల్స్ మృతదేహాలు లభ్యం.. ఇంకా కొనసాగుతున్న కూంబింగ్
- మృతుల్లో గ్రామస్తులూ ఉన్నారన్న అనుమానాలు తుదిదశలో నక్సల్స్ ఏరివేత.. బలగాలకు
- అభినందనలు: ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్.. ఇటీవల వరుస ఎన్‌కౌంటర్లు.. 185 మంది మృతి



## మూసీ ప్రక్షాళనకు అందరూ మద్దతివ్వాలి: ఉత్తమ్



### కార్యకర్తలందరికీ న్యాయం చేస్తాం

- పని చేస్తే గుర్తింపు.. దానికి నేనే ఉదాహరణ
- మరో పదేళ్ల అధికారంలో ఉండేది కాంగ్రెస్సే
- రాజకీయాల్లోకి నన్ను తీసుకొచ్చింది డీఎస్సే
- ఎప్పటికీ ఆయనను గురువుగానే భావిస్తాను
- రేవంత్ ఆధ్వర్యంలో హామీలన్నీ నెరవేరుస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- నిజామాబాద్‌లో సన్మానం.. బహిరంగ సభ

# ప్రతి సభ్యుడి సమస్య పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి

**సభ్యుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే. శ్రీనివాసులు**












రంగారెడ్డి, వార్త మిర్రర్ : తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతి సభ్యుడు తమ, తమ సమస్యలను తమ కార్యవర్గం దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కే శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నాడు నూతన కార్యవర్గం ఎన్నిక ను నిర్వహించారు. తెలంగాణ కేంద్ర గెజిటెడ్ అధికారుల సంఘం ఆదేశానుసారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక కొరకు తేదీ 23.9.2024 నాడు నోటిఫికేషన్ విడుదల చేశారు. శుక్రవారం ప్రధాన ఎన్నికల అధికారి శ్యామ్, ఉప ఎన్నికల అధికారి డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో కార్యవర్గాన్ని అధ్యక్షులుగా కె. శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్ రామాంజనేయులు, జనరల్ సెక్రెటరీగాశ్రీ సునీల్ రాజ్, కోశాధికారి శ్రీ నామాల శ్రీనివాస్, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఎన్నిక ధ్రువపత్రాలను అందుకున్నారు. అనంతరం కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కే శ్రీనివాసులు మాట్లాడుతూ సంఘంలోని ప్రతి సభ్యుడు వారి వారి సమస్యలను నేరుగా మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సమస్యలను సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు, రాష్ట్ర నాయకత్వానికికృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర సంఘం ఆదేశాల మేరకు సమస్యలపై పోరాడడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన హక్కుల గురించి పోరాడేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఉద్యోగస్తుల న్యాయమైన కోరికలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామనితెలిపారు. జిల్లాల వారీగా సంఘాలను బలోపేతం చేసి ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కలిముద్దీన్ హైమద్ , రంగారెడ్డి జిల్లా టిజిఓ అధ్యక్షులు రామారావు , సిద్దిపేట జిల్లా టిజిఓ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి రాష్ట్రంలో వివిధ జిల్లాలలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ గజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీచక్ర ప్రతిష్ఠలో భాగస్వాములు కావాలంటే దైవానుగ్రహం ఉండాలి







యాదాద్రి భువనగిరి, వార్త మిర్రర్ : శ్రీచక్ర ప్రతిష్ఠ చేసుకొన్న దాతలు ఎంతటి పుణ్యాత్ములో, ధన్యాత్ములో చెప్పనలవిగాదనీ సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి అన్నారు.ఎంతటి ధనవంతులకైన దైవానుగ్రహం ఉంటేనే శ్రీచక్ర ప్రతిష్ఠలో భాగస్వాములు కాలేరన్నారు. శుక్రవారం సాయంత్రం శ్రీచక్ర దాతలచే మహాలయంలో బంగారు శివలింగం, నాగేంద్ర, స్ఫటిక శివలింగ సన్నిధానాలలోని 166 శ్రీచక్రాలకు అధివాసాలు చేయించారు. రాత్రి మహర్షి వారి ఆధ్వర్యంలో 9 కుండాలలో శ్రీచక్ర దాతలచే హవనం చేశారు. అనంతరం భక్తులనుద్దేశించి శ్రీ రమణానంద మహర్షి మాట్లాడుతూ పేదరికమనేది ప్రాపంచిక విన్యాసం మాత్రమే ఎంతటి పేదవారికైనా దైవానుగ్రహం ఉంటే ఆ దైవమే ఏదో ఒక రూపేణా ధనాన్ని సమకూరునట్లు అనుగ్రహించి శ్రీచక్ర ప్రతిష్ఠ చేసుకొనే మహద్భాగ్యాన్ని ప్రసాదిస్తాడు. కాబట్టి దైవకార్యాలు చేయడానికి మంచి సంస్కారం, త్యాగం ఉండాలి. కాని ఆర్ధిక సమస్య అడ్డుకాదని భక్తులనుద్దేశించి ప్రభోధించారు. లఘు పూజనం చేసి ధూప దీప నైవేద్యాలను సమర్పించి మంగళ హారతితో ఈరోజు కార్యక్రమాలన్నింటిని సుసంపన్నం చేశారు. భక్తులకు రుచి శుచి కలిగిన ఆహార పదార్థాలతో పాటు మధురమైన పరమాన్నమును నెయ్యి వేసి అందరికి తృప్తితీర అన్నదానం చేశారు.



## ఇంద్రారెడ్డికి ఘననివాళి

**తెలంగాణ మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్రా రెడ్డి జయంతి సందర్బంగా ఆయన స్వగ్రామమైన కౌకుంట్ల లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బి ఆర్ ఎస్ నాయకుడు లోకసాని కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు - రంగారెడ్డి, వార్త మిర్రర్**

# తిరుమల లడ్డూ కల్తీపై స్వతంత్ర సిట్

జరగడం సముచితమని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. నెయ్యి కల్తీ ఆరోపణలు, ప్రత్యారోపణల్లో వాస్తవాల జోలికి తాము వెళ్లడం లేదని తెలిపింది. సుప్రీంకోర్టును రాజకీయ పోరాటానికి మైదానంగా ఉపయోగించుకోవడాన్ని అనుమతించబోమని స్పష్టం చేసింది. ఈ అంశంపై మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యంస్వామి, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, సురేశ్ చవహంకే, విక్రమ్ సంపత్ దాఖలు చేసిన పిటిషన్లను పరిష్కరించింది. వాస్తవానికి ఈ పిటిషన్లపై గురువారమే విచారణ జరగాల్సి ఉండగా.. సొలిసిటర్ జనరల్ శుక్రవారం ఉదయం వరకు సమయం కోరారు. ధర్మాసనం అందుకు అంగీకరించి శుక్రవారం మొదటి కేసుగా విచారణ జరిపింది. ఉదయం విచారణ ప్రారంభం కాగానే మెహతా మాట్లాడుతూ.. ప్రసాదంలో వినియోగానికి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న ఆరోపణల్లో నిజం ఉంటే.. ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేశారు. తాను రికార్డులు పరిశీలించానని.. రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ ప్రస్తుత సభ్యులు సమర్థులని.. స్వతంత్రంగా వ్యవహరించేవారని, వారితో దర్యాప్తు కొనసాగించవచ్చని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వ అధికారి ఈ దర్యాప్తును పర్యవేక్షిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. జస్టిస్ గవాయ్ స్పందిస్తూ.. నెయ్యి కల్తీ జరగడం నిస్సందేహంగా అంగీకార యోగ్యం కాదన్నారు. స్వతంత్ర సిట్ ద్వారా దర్యాప్తు చేస్తే తనకు అభ్యంతరం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అన్నట్లు తాము వార్తా పత్రికల్లో చదివామని తెలిపారు. టీటీడీ తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా స్పందిస్తూ.. పత్రికల కథనాలపై ఆధారపడొద్దని కోరారు. టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) చేసిన ప్రకటనలను కూడా వక్రీకరించారని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. తాము సిట్‌తోనే ముందుకు వె ళ్లాలనుకుంటున్నామని, కోర్టు ఏ అధికారినైనా ఇందులో చేర్చవచ్చని తెలిపారు. వైవీ సుబ్బారెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ స్పందిస్తూ.. సీఎం చంద్రబాబు లడ్డూ కల్తీపై ప్రకటన చేయకపోతే పరిస్థితి వేరుగా ఉండేదని.. బహిరంగంగా ప్రకటన చేశారని.. ఇది ప్రస్తుత సిట్ విచారణపై ప్రభావం చూపుతుందని, స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని నియమించడమే సరైందని అన్నారు.



## సినీ నటులను గౌరవిద్దాం..! వారి సేవా కార్యక్రమాలను అభినందిద్దాం..!

**ప్రజలను నటించి మెప్పిస్తున్నారు సంపాదిస్తున్నారు అదే ప్రజలకు ఆపదొస్తే ఆదుకుంటున్నారు**






వార్త మిర్రర్ ప్రతినిధి గొల్లూరి గణేష్ సాగర్ : సినిమా నటులు ప్రజల మెప్పుకోసం అభిమానుల మెప్పు కోసం ముఖానికి రంగులు వేసుకొని ఆటలు ఆడి పాటలు పాడి నవ్విస్తూ.. ఏడిపిస్తూ..సినిమాలు తీసి సంపాదిస్తున్నారు, ప్రాజెక్టును కట్టి అవినీతి చేస్తున్నారా.! భూ కబ్జాలు చేస్తున్నారా.!లంచాలు తింటున్నారా.! ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారా .! ఎందుకు నటీనటులపై విద్వేషం నాటి నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సూపర్ స్టార్ కృష్ణ, మెగాస్టార్ చిరంజీవి నుంచి నేటి మహేష్ బాబు, విజయ్ దేవరకొండ నాని, రవితేజ, అల్లు అర్జున్, నేటి నటుల వరకు వారిపై ఆరోపణలు చేయడం రాజకీయ నాయకులకు సర్వసాధారణమైపోయింది, నటీనటుల వల్ల మనకు జరిగే నష్టం ఏమిటి సినీ కళామతల్లి బిడ్డ గా ఒక సినిమా ద్వారా మనకు ఎన్నో మెసేజ్ లు ఇస్తూ. ! నాడు రాముడు కృష్ణుడు , రావణుడు, దుర్యోధనుడు ఎలా ఉంటారో రామాయణం, మహాభారతం, జానపద చిత్రాలు , మహనీయుల చరిత్రలు మనకు చూపించిన సినీ పరిశ్రమ కుటుంబ బంధాలు ఎలా ఉండాలి అన్నతమ్ములు ఎలా ఉండాలి నాన్నతో ఎలా ఉండాలి, ఇలా ప్రతి సినిమాకు మనకు ఎన్నో విషయాలు తెలియపరుస్తూ. ! మనం నవ్వించడానికి వారు చేసే ఎన్నో ప్రయత్నాలు చూస్తున్నాం ఒక హీరో కానీ ఒక హీరోయిన్ కానీ సినిమా ద్వారా మనని సంతోషపెట్టడం కోసం తన అందాన్ని తన ఫిట్నెస్ కోసం ఎంతో కష్టపడుతూ తమ నటనతో అభిమానుల్ని సంపాదించుకుంటారు .! అవినీతి చెయ్యరు ..!అక్రమాలు అసలే చేయరు .!భూకబ్జాలు చేయరు.! పరిశ్రమలో పోటీగా ఉన్న కథానాయకులపై దాడులు అసలే చేయరు. సినిమా కథ నాయకులు ఏమి చేస్తారు ఒక సినిమా కోసం ఆ సినిమా ద్వారా మనని ఎంటర్టైన్మెంట్ చేయడానికి రోజు కష్టపడతారు. అభిమానులను సంపాదించుకుంటారు అభిమాన సంఘాలకు ఫండ్స్ ఇస్తారు అభిమానులను ఆదుకుంటారు కరోనా, తుఫాన్ విజృంభించినప్పుడు ప్రజలకు అండగా నిలుస్తారు సినిమా ద్వారా సంపాదించిన దాంట్లో నుంచి కోట్ల రూపాయలు ప్రజల కోసం విరాళాలు ఇస్తారు , ప్రజల కోసం క్రికెట్ ఆడి కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తారు ఎప్పుడు ప్రజలకు అండగా నిలిచే సినిమా పరిశ్రమలపై రాజకీయ నాయకుల ఆరోపణలు, వెకిలి చేష్టలు ఎందుకు చేస్తున్నారో ప్రజలు నిలదీయాలి, ప్రజా క్షేత్రంలో రాజకీయ నాయకులపై తిరగబడాలి. ! రాజకీయాలు చేస్తూ వేల కోట్లు సంపాదించే రాజకీయ నాయకులు చేయలేని పనులను సినిమా నటులు చేస్తున్నారు, నాటి సావిత్రి శోభన్ బాబు నుంచి మెగాస్టార్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్ తో లక్షలాదిమందికి రక్తదానానికి ఉపయోగపడ్డాడు, సూపర్ స్టార్ మహేష్ బాబు చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్ లు చేస్తున్నాడు రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రామాలని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నాడు ప్రభాస్ కరోనా విజృంభించినప్పుడు కోట్ల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేశాడు , నాని, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇలా ప్రతి హీరో హీరోయిన్ లు ఏదో ఒక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తెలుగు రాష్ట్రాల్లో అలాంటి నటీనటులకు తెలుగు రాష్ట్రాల ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అంటున్నారు నటులు ప్రజలకు హామీలు ఇవ్వడం లేదు. సినిమా చూసి ఆనందించమని అంటున్నారు మనకు ఆపద వస్తే ఆదుకుంటూ ఉన్నారు సినీ కళామతల్లి ముద్దుబిడ్డలకు అండగా నిలుద్దాం. !

## 4 కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ విభజన

నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గత పదేళ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలూ శ్రమిస్తూ సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్‌కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డ ఆయన.. హైదరాబాద్ దశ, దిశను మార్చేందుకు తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 40 శాతం ప్రస్తుతం ఓఆర్ఆర్ పరిధిలో నివసిస్తున్నదని.. 2028 నాటికి అది 50 శాతం దాటే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా హైదరాబాద్‌లో పట్టణ విస్తరణ, మౌళిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్, ఎఫీషియంట్, ఎఫెక్టివ్ డెలివరీ)–19 పేరుతో మూసీ సుందరీకరణ, కొత్త విమానాశ్రయాల నిర్మాణం తదితర అభివృద్ధి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రజలు, వివిధ సంస్థల భాగస్వామ్యంతో సమిష్టిగా శ్రమించి తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తామని కోమటిరెడ్డి తెలిపారు. మూసీని ప్రక్షాళన చేస్తామని జైకా నుంచి వెయ్యి కోట్లు రుణం తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.

వార్త మిర్రర్
శనివారం, అక్టోబర్ 05, 2024



## ఘనంగా దివంగత నేత

## స్వర్గీయ తెలంగాణ టైగర్ ఇంద్రా రెడ్డి జయంతి

### తరాలు మారిన...యుగాలు గడిచిన ఇంద్రన్న ఎన్నటికి అమరులే

### మరపురాని ప్రజానేత స్వర్గీయ టైగర్ శ్రీ. పట్లోళ్ల ఇంద్రారెడ్డి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 4 : పేద ప్రజలకు అండగా నిలిచి ఎన్నో విశేష సేవలందించిన పోరాట యోధుడు దివంగత నేత స్వర్గీయ టైగర్ పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోనిఇంద్రారెడ్డి నగర్,చిట్టంపల్లి గేటు వద్ద స్వర్గీయ ఇంద్రన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరంకౌకుంట్ల గ్రామం పరిధిలో గల ఇంద్రన్న సమాధి వద్ద కుమారులు కార్తీక్ రెడ్డి ,కౌశిక్ రెడ్డి,కళ్యాణ్ రెడ్డి తో కలిసి సబితమ్మ ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## చందన చెరువు పై ఠాను

## నాయక్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 4 : మీర్పేట్ లోని చందన చెరువు పై ఠాను నాయక్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం మీర్పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ శంకర్ నాయక్ బంజారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు బంజారా జాతి చరిత్ర వారసత్వాన్ని కాపాడే బాధ్యత ప్రతి బంజారా పౌరుడు తమ భుజాల మీద వేసుకోవాలని బంజారా జాతి భావితరాలకు అందాలంటే ఇలాంటి కార్యక్రమాలు జరగాలి బంజారా జాతి ఐక్యత కోసం ఇలాంటి విగ్రహాలను ప్రతిష్ఠవించడం ద్వారా ఏకమయేఅవకాశం కనిపిస్తుందని ప్రముఖులు కొనియాడారు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని జాతి వారసత్వాన్ని అందరం కాపాడుతామని . ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమానికి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గాదీప్లాల్ చౌహాన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్ 16 వార్డు కార్పొరేటర్ అనిల్ యాదవ్ , ఐఆర్ఎస్ దశయనాయక్ డాక్టర్ మధు గోర్సిక్ వాడి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ మీర్పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ లాల్ నాయక్,బన్సీ లాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి కిషన్ నాయక్ ఎస్టీ కార్పొ రేషన్ మీర్పేట్ అధ్యక్షులు హము నాయక్ గిరి కర్మన్ఘాట్ ఆంజనేయస్వామి టెంపుల్ డైరె క్టర్, డాక్టర్ శంకర్ నాయక్ , బంజారా సేవ సంఘం బడంగ్పేట్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ గారు , మీర్పేట్ బంజారా సంఘం సభ్యులు మీర్పేట్ బంజారా సోదరి సోదరీ మణులు తదితరులు పాల్గొన్నారు



### సంపూర్ణ ఆరోగ్యానికి మించిన సంపద లేదు: కెఎల్ఆర్

### కార్పొరేట్ ఆస్పత్రులు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయటం సంతోషం

### - మహేశ్వరం పట్టణంలో ఓనస్ ఆస్పత్రి సేవలు అభినందనీయం

వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 4 : ప్రతీఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించినప్పుడే కుటుంబం, సమాజం బాగుంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ శ్రీ శివగంగా రాజరాజేశ్వరాలయంలో ఓనస్ ప్రైవేటు ఆసుపత్రి ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో కేఎల్ఆర్ పాల్గొన్నారు.50 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సంపూర్ణ ఆరోగ్యానికి మించిన సంపద లేదని కిచ్చెన్నగారు సూచించారు.మహేశ్వరం పట్టణంలో ఏర్పాటు కానున్న మెడికల్ కళాశాలకు అన్ని వసతులు పూర్తి అయ్యే వరకు సమీపంలోని ఆసుపత్రులతో టైయ్యాప్ అవుతామని.. రోగులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, గుడి అల్లె కుమార్, రఘుపతి, రాజు నాయక్, మురళీధర్ రెడ్డి, రవీందర్, బాలరాజు, వెంకటరెడ్డి, ,రవి నాయక్, సేవియా నాయక్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సూర్య ప్రకాష్ రావు ని సన్మానించిన-ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి అక్టోబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి సూర్యలత స్పిన్నింగ్ మిల్లు కార్మిక ఎన్నికల్లో కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన సూర్య ప్రకాష్ రావు ని కల్వకుర్తి తిలక్ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి సన్మానించిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈ సన్మాన కార్యక్రమంలో ఉప్పల వెంకటేశ్ అన్న సైన్యం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్,బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు ధారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భగత్ సింగ్,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్వి కల్వకుర్తి ఉపాధ్యక్షుడు నాగరాజు, అల్లుడు కృష్ణ ,శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలి

### లి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మాహసభలో తుమ్మల



మిర్యాలగూడ, అక్టోబర్ 4:-( వార్త మిర్రర్) అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక సోమనాథ్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు వేతన%శీ% 18 వేలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంలో వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని కనీస వేతనం 18వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్గాలకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించిందని వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. అంగన్వాడీలతో సర్వేల పేరిట వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న అంగన్వాడీలు నిత్యం విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్య పాలవుతున్నారని చెప్పారు. రిపోర్టుల పేరిట అధికారులు వేధిస్తున్నారని దానిని మానుకోవాలన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన పౌష్టికాహారం సక్రమంగా అందేలా ప్రభుత్వం కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకు న్నారు అధ్యక్షురాలిగా బొందు పార్వతి, ప్రధాన కార్యదర్శిగా సైదమ్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, యూనియన్ నాయకులు రాధాబాయి, ప్రమీల, మంతి స్వరాజ్యం, రసీదా,అరుణ, విజయ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ 2020లో ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసిన

## దరఖాస్తులు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

ములుగు, అక్టోబర్ 4, వార్త మిర్రర్, శుక్రవారం కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణకు నియమించిన రెవెన్యూ, గ్రామ పంచాయతి, ఇరిగేషన్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4980 మంది ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేయగా 367 దరఖాస్తులు విచారణ పూర్తి అయిందని పెండింగ్ ఉన్న 4613 దరఖాస్తులు విచారణ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తులలో ఎవరైనా డాక్యుమెంట్లు పోర్టల్ లో అప్లోడ్ చేయనట్లయితే ప్రభుత్వం తిరిగి మరలా మొబైల్, మీ సేవా కేంద్రాల ద్వారా రిజిస్టర్ డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయడానికి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణ కు రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్ శాఖల ద్వారా 19 టీములు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.టీములు తక్షణమే గ్రామాలలో, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు విచారణ చేపట్టాలని ఆదేశించారు. విచారణకు వచ్చిన అధికారులకు ప్రజలు డాక్యూమెంట్లు అందచేయాలని అట్టి దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తారని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత డాక్యుమెంట్లను



అందుబాటులో ఉంచుకోవాలని, విచారణ ప్రక్రియ సజావుగా, సక్రమంగా నిష్పక్షపాతంగా పూర్తి చేయుటకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావ్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ మహిందర్ జి ములుగు తాసిల్దార్ విజయ భాస్కర్, ఇ,డి.యం దేవేందర్ , రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఒక వరం లాంటిది

### - ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల పరిధిలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేసిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి. నియోజకవర్గం లోని పలు డివిజన్ల పరిధిలో పలువురు పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో హాస్పిటల్స్ నందు చికిత్స పొంది అనంతరం వారి యొక్క ఆర్థిక పరిస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులతో కలిసి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించి సుదీర్ రెడ్డి అట్టి హాస్పిటల్స్ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిదికి సిఫారసు చేశారు. మరి కొందరు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి కూడా ఎల్ఓసి సిఫారసు చేశారు.దానికి గాను పలువురికి చెక్కులు మంజూరు చేయించారు.ఈ రోజు తన కార్యాలయంలో చెక్కులు లబ్ధిదారులకు సుధీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన, అధునాతన మైన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సదానంద్ రెడ్డి,జగదీష్ యాదవ్,బైర శంకర్,పండాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### భువనగిరి టౌన్ స్టేషన్ పరిధిలో నమోదైన లైంగిక వేధింపుల

### కేసులో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా వైద్యులు అయిన తన ఇద్దరు సహోద్యోగ ఎస్టీ మరియు బీసీ మహిళలను తన అధికార హోదాను అడ్డుపెట్టుకుని లైంగికంగా వేధించిన సంఘటన సి ఆర్.97/2017 కేసులో నిందితుడు డాక్టర్ దురిశెట్టి కాళిదాసాచారి సన్నాఫ్ కృష్ణమాచారి, వయస్సు: 57 సంవత్సరాలు, కులం: గోల్డ్ స్మిత్, ఉద్యోగం డి ఎం హెచ్ ఓ జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్, యాదాద్రి భువనగిరి జిల్లా,ఫ్లాట్ నెం:102,:16-2701/1 1, సాయి దిల్సుఖ్ అపార్ట్మెంట్, మలక్పేట్, హైదరాబాద్ జిల్లాకు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో యు /ఎస్ 354( ఏ),354,( డి) ఐపీసీ %ఐ% సెక్షన్ 3(1),( డబ్ల్యూ) ఎస్సీ ఎస్టీ చట్టం, భువనగిరి టౌన్ పిఎస్ ఎస్సి నెంబర్: 167/2018 ప్రకారం నల్గొండలోని ఎస్సీ ఎస్టీ కోర్టు ఈ రోజు అనగా 04/10/2024న దోషిగా నిర్ధారించారు.ఈ కేసులో నిందితుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ 3000/- జరిమానా విధించబడింది



### మోకిల తండాలో తుల్జా భవాని

### కిరాణా జనరల్ స్టోర్ ను ప్రారంభించిన భీమ్ భరత్

శంకర్పల్లి: అక్టోబర్ 04: (వార్త మిర్రర్): శంకర్పల్లి మండల పరిధిలోని మోకిలా తండాలో శుక్రవారం తుల్జా భవాని కిరాణా జనరల్ స్టోర్ ను చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్న మోకిల రోజు రోజుకు అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. యువత వ్యాపారం చేయడం ఎంతో సంతోషకరమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. షాపు యజమాని కిషన్ నాయక్ ను ఆయన అభినందించారు. షాప్ యజమాని కిషన్ నాయక్.. భీమ్ భరత్ ను షాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ దేవలానాయక్, అశోక్, రవి, రాజు, మోహన్ రెడ్డి, హర్ష, పూల్యా నాయక్ పాల్గొన్నారు.



### మృతుని కుటుంబానికి ఆర్థిక

### సహాయం అందించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

కల్వకుర్తి అక్టోబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎముక చెన్నయ్య అకస్మాత్తుగా మరణించాడు. మృతుని విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు తక్షణమే రూ”3000 రూపాయలు మృతుని సోదరుడు గణేష్ కు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్ , మాజీ వార్డు మెంబర్లు బాల్ జంగయ్య,సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎముక రవి,గ్రామ యువజన కాంగ్రెస్ అద్యక్షులు శ్రీహరి, నాయకులు డొక్కా జంగయ్య,నాప మల్లయ్య, నాప బీరయ్య,పెరుమళ్ళ శ్రీశైలం,ఎముక మహేష్,తాడేం జంగయ్య, చిక్కొండ శ్రీశైలం సత్యల్ తాడెం ఆంజనేయులు, వెంకటయ్య గౌడ్,సత్యనారాయణ గౌడ్,తోటపల్లి నరసింహ, సాయన్న,డొక్కా శ్రీశైలం,ఎముక రాము, మదన శ్రీను,దశరతం,మధు,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### కిష్టంపేట మార్కండేయ

### ఆలయంలో ఘనంగా దుర్గాదేవి కి కుంకుమ పూజ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట లోని శివ భక్త మార్కండేయ శ్రీ వెంకటేశ్వర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం లో దుర్గాదేవి సన్నిధిలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని లక్ష్మీ దేవి రూపంలో అలంకరించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమాన్ని సుమారు 250 మంది మహిళలు ల చే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పద్మశాలి కుల బాంధవులు, సంఘ సభ్యులు, కిష్టంపేట్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### బుడగ జంగల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి

### నాలుగు లక్షల ప్రోసిడింగ్..ఎమ్మెల్యే నారాయణరెడ్డి.

కల్వకుర్తి అక్టోబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని బేడ బుడగ జంగాల సంఘం కమిటీ హాల్ అభివృద్ధి కోసం 20వ వార్డ్ మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో మాట్లాడి బేడా బుడగ జంగల కమిటీ హాల్ కోసం నాలుగు లక్షల ప్రొసీడింగ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా బేడ బుడగ జంగం పెద్దలకు అందించడం జరిగింది. ఈ కమిటీ హాల్ నిర్మాణానికి నాలుగు లక్షలు సరిపోకపోతే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తో మాట్లాడి మరో ఐదు లక్షలు తీసుకురావడానికి కృషి చేస్తానన్న 20వ వార్డు మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు. బేడ బుడగ జంగాల కమిటీ హాల్ అభివృద్ధి పనులు ఏ విధంగా చేయాలో అనే అంశంపై పరిశీలించడానికి కల్వకుర్తి మున్సిపాలిటీ ఏ ఈ వచ్చి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బేడ బుడగ జంగాలకు అన్నివేళలా అండగా ఉంటానని ఎటువంటి పనులు ఉన్న చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు.బేడ బుడగ మాజీ అధ్యక్షులు కొండపల్లి వెంకటయ్య,చిత్తారి శివరాములు,చిత్తారి సత్యం, కొండపల్లి వెంకటయ్య, కళ్యాణం వెంకటయ్య, వారణాసి చంద్రయ్య,చిత్తారి సుదర్శన్,సిరిగిరి జగన్. చిత్తారి చంద్రకాంత్,వారణాసి చందు,బేడ బుడగ జంగాల కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

**పెరిగే చేపల్ని పంపిణీ చేస్తున్నాం.**

**జిల్లాలో చేపల పెంపకానికి ప్రత్యేక కార్యాచరణ::**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



ములుగు, అక్టోబర్ 4, వార్త మిర్రర్, ములుగు జిల్లాలో సమృద్ధిగా చెరువులు, కుంటలు, సరస్సులు పెద్దగా ఉన్నాయని చేపల పెంపకానికి జిల్లా ప్రాంతం ఎంతగానో ఉపయోగపడుతుందని, మత్స్యకారులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మత్స్యకారులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. శుక్రవారం ములుగు మండలం జాకారం గ్రామంలోని ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, మత్స్యకార సహకార సంఘాల సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్ లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ రోజు 18.700 (80–100) చేప పిల్లలు కెట్లు, రవ్వ, మెరిగే అను మూడు రకాల చేపపిల్లలన విడుదల చేయడం చిరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించేసిందని అన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనులు చెరువులలో కుంటలలో చేపలు పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే చేప పిల్లలను పంపించేసింది అని అన్నారు. ఎదుగుతున్న నాయకులను ఏ తరహాలో చూస్తారో అదే తరహాలో చేపలను పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు. వచ్చే సంవత్సరం జూలై, ఆగస్టు మాసంలలో చేప పిల్లల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారుల కోసం మండల, జిల్లా కేంద్రాల్లో భవన నిర్మాణ ల కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు. గత ప్రభుత్వ%శీ% మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమైందని, ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను కేటాయించి సభలకు పంపించిందని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీవో రామకృష్ణ, మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్యకార కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎం.పీ నిధులతో దుర్గ దేవి ఆలయ అభివృద్ధి పనులకు హామి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 4 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గనే గుట్ట పైన ఉన్న శ్రీ కనకదుర్గ దేవాలయాన్ని గ్రామానికి చెందిన యాటం కిషన్ రావు–అరుణ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి ఆలయానికి పూర్తి సీసీ రోడ్డు నిర్మాణానికి, స్వాగత తోరణానికి, విద్యుత్ సౌకర్యానికి రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు సహకారంతో నిధులు మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి, అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ గన్నె రాజరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు భూస గంగ మల్లయ్య, ఉపాధ్యక్షులు కె.జగదీశ్వర్ సభ్యులు అమరేందర్, రాజు, తిరుపతి, చిన్నకిష్టయ్య, శివనీతి గంగారెడ్డి పాల్గొన్నారు. దుర్గాదేవి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజ జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ (శ్రీగిరి పర్వతం) గనేగుట్టపై కొలువు దీరిన శ్రీ కనకదుర్గాదేవి సన్నిధిలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని లక్ష్మీదేవి రూపంలో అలంకరించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మంది మహిళలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం తాజా మాజీ ఎంపీటీసీ రాజనాల మధు కుమార్ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ అక్టోబర్ 4:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో బతుకమ్మ సంబరాలు కార్యక్రమంలో భాగంగా సిడీపీఓ ఆర్.మమత సుందర్ నగర్ అంగన్వాడి కేంద్రాల పరిదిలో ఆట పాటలతో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ, మన తెలంగాణా రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మను మహిళలు అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని, పిల్లలు చిన్నప్పటి నుండే మన సంప్రదాయాలను నేర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జి. చంద్రకళసూపర్వైజర్లు నజీమా బేగం, రాధిక, సుశీల, లీలాకుమారి, పద్మ, హేమాదేవి, అంగన్వాడీ టీచర్లు టీ.శ్రీదేవి, పి.పద్మ, టీ.సరిత, ఎ.ఝాన్సీ హెల్పర్స్ ఎ.రమాదేవి, బి.నాగమ్మ, ఎ.స్వరూప, సిహెచ్.సునీత లబ్దిదారులు పాల్గొన్నారు



## కొండకల్ గ్రామం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు

శంకరపల్లి :అక్టోబర్ 04:(వార్త మిర్రర్)దేవి నవరాత్రుల సందర్భంగా కొండకల్ గ్రామం లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టింపజేసి బాల త్రిపుర సుందరి అవతారం లో ఉన్న అమ్మవారికి కొండకల్ దుర్గాభవాని కమిటీ ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు .దుర్గా పురాణం శాంతి, శ్రేయస్సు మరియు ధర్మాన్ని బెదిరించే చెడులు మరియు దయ్యాల శక్తులను ఎదుర్కోవడం చుట్టూ కేంద్రీకృతమై ఉంది , ఇది చెడుపై మంచి శక్తిని సూచిస్తుంది. దుర్గ అణగారిన వారి విముక్తి కోసం దుష్టులపై తన దైవిక కోపాన్ని విడుస్తుందని నమ్ముతారు మరియు సృష్టిని శక్తివంతం చేయడానికి విధ్వంసం కలిగిస్తుంది. దుర్గ ఒక మాతృమూర్తిగా కనిపిస్తుంది మరియు తరచుగా సింహం లేదా పులిపై స్వారీ చేస్తున్న ఒక అందమైన మహిళగా చిత్రీకరించబడింది, అనేక ఆయుధాలతో ఒక్కొక్కటి ఆయుధాన్ని కలిగి ఉంటుంది మరియు తరచుగా రాక్షసులను ఓడించింది. ఆమె దేవత–కేంద్రీకృత శాఖ, శక్తిమతం యొక్క అనుచరులచే విస్తృతంగా ఆరాధించబడుతోంది మరియు శైవ మతం మరియు వైష్ణవ మతం వంటి ఇతర తెగలలో ఆమెకు ప్రాముఖ్యత ఉంది శక్తి, దేవి మహాత్మ్యం మరియు దేవి భాగవత పురాణం యొక్క అతి ముఖ్యమైన గ్రంథాలు , దేవి (దేవత)ని విశ్వం మరియు బ్రహ్మం (అంతిమ సత్యం మరియు వాస్తవికత) యొక్క ఆదిమ సృష్టికర్తగా గౌరవిస్తాయి . హిందూమతం యొక్క స్మార్త సంప్రదాయానికి చెందిన పంచాయతన పూజలో ఐదు సమానమైన దేవతలలో ఒకరు . భాగవత పురాణం ప్రకారం ఆమె విష్ణువుకు చెల్లెలుగా కూడా పరిగణించబడుతుంది. అని పంతులు వర్ణించారు , ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పెద్దయెత్తున పాల్గొన్నారు.



## బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకల్లో కేఎల్ఆర్.

కందుకూరు వార్త మిర్రర్ అక్టోబర్ 4 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకుల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. తుక్కుగూడ బీటీఆర్ మ్యాక్ విల్లాలో జరిగిన వేడుకల్లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... కందుకూరు మండలానికి పార్టీపరంగా, వ్యక్తిగతంగా ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కప్పాటి పాండురంగారెడ్డి, కాకి సత్యనారాయణ, భూపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రఘుపతి, అఫ్జల్, రాజు నాయక్, మహేందర్, వినోద్ చారి, లచ్చా నాయక్, గిల్లి శ్రీధర్, నర్సింహాచారి సహా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓయూ ఆర్ట్స్ కాలేజ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ అక్టోబర్ 4 : బతుకమ్మ సంబురాలు ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ లో ఘనంగా జరుపుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సోషల్ –సైన్సెస్ కళాశాల ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆద్వర్యంలో శుక్రవారం సాయంత్రం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ప్రొఫెసర్లు, విధ్యార్థులు కలిసి ఎంతో సంతోషంగా బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ డా. సిఎస్.స్వాతి, ఎఆర్. నివేదిత, డా. డి.జయశ్రీ, సరిత, అనిత, సునిత, పద్మ, సౌమ్య, అపర్ణ, రేణుక, అఖిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లిలో శ్రీ సాయి బ్యాటరీస్ షాపు ప్రారంభం

శంకర్‌పల్లి: అక్టోబర్ 04: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి హైదరాబాద్ రోడ్డు హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన శుక్రవారం శ్రీ సాయి బ్యాటరీ నూతన షాపును స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాపుకు వచ్చే కస్టమర్లకు హెూల్ సేల్ ధరలకే రిటైల్ గా అమ్మాలని సూచించారు. యువత వ్యాపారాలపై దృష్టి సారించడం సంతోషకరమైన విషయం అన్నారు. షాపు యజమాని ఎం సాయినాథ్ రెడ్డి ని వారు అభినందించారు. స్థానిక నాయకులను షాపు యజమాని సాయినాథ్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## నాలుగు జాబ్స్ తో రాష్ట్రంలో సంచలనం సృష్టించిన అన్నారం రజక యువకుడు

**- శాలువాతో సన్మానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా కమిటీ**

వికారాబాద్, అక్టోబర్ 04(వార్త మిర్రర్):

వికారాబాద్ జిల్లా కోడంగల్ మండలం అన్నారం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ చాకలి అనసూయ వెంకటప్ప పుత్రుడు చాకలి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జాబ్ నోటిఫికేషన్ లో హాస్టల్ వార్డెన్,పీజీటీ,టీజీటీ , డిఎస్సీ ఫలితాల్లో రాష్ట్రంలో సోషల్ స్టడీస్ లో 2వ ర్యాంకు, వికారాబాద్ జిల్లాలో మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటాడు.మొత్తం నాలుగు జాబ్స్ లో స్టేట్ ర్యాంకులు సాధించి రాష్ట్రంలో సంచలనం సృష్టించిన చాకలి శ్రీనివాస్ స్వగ్రామమైన అన్నారంకు శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అన్నారం సాయిలు,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్ ,ఈడిగి సాయిలు గౌడ్,బందప్ప,బోయ ప్రవీణ్, చత్రపతి శివాజీ సంఘ సభ్యులు ఇందనూరు బీములు,బందప్ప, ఇందిరమ్మ మరియు గ్రామ ప్రజలు వెళ్లి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా డిఎస్సీలో జాబ్స్ సాధించిన రజక యువతకు అభినందనలు తెలిపారు.




## బాల్య వివాహాలను అరికట్టినప్పుడే బాలికలకు బంగారు భవిష్యత్తు

మిర్యాలగూడ, అక్టోబర్:– 4 (వార్త మిర్రర్) నేటి సమాజంలో ఆడపిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే బాల్య వివాహాలను అరికట్టినప్పుడే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆశ్రిత సంస్థ కోఆర్డినేటర్ శోభారాణి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నతనంలోనే ఆడపిల్లల పెళ్లి చేసినట్లయితే అనారోగ్య పాలవుతారని, చిన్నతనంలోనే తల్లిగా మారితే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తి జీవితం అంధకారం అవుతుందని ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే చట్ట ప్రకారం పెళ్లి చేయాలన్నారు. ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడినట్లయితే చట్టప్రకారం శిక్షింపబడతారని అన్నారు. నల్లగొండ జిల్లా బాలల పరిరక్షణ కమిటీ కోఆర్డినేటర్ రమణి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న వివిధ సంఘాల వారు బాల్య వివాహాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ సోషల్ వర్కర్ కవిత చిన్న రాయుడు ఝాన్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జై కొండల్ రెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ హబ్ నూతన రెడీమేడ్ షాప్ ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ

**– నాణ్యమైన ఫ్యాషన్ దుస్తులను సరసమైన ధరలకే అందించాలి: కోన్ రెడ్డి నరసింహ**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 4



నారాయణపురం మండల కేంద్రంలో హిందుస్థాన్ ఫుడ్ కోర్ట్ ప్రక్కన చౌటుప్పల్ రోడ్డు ఫ్యాషన్ హబ్ షాప్ ను ప్రారంభించిన నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డీ నరసింహ ఈ సందర్భంగా కోన్ రెడ్డి నరసింహ మాట్లాడుతూ నారాయణపూర్ మండల ప్రజలకు యువతకు నాణ్యమైన క్వాలిటీ దుస్తులను సరసమైన ధరలకే అందించాలని తెలిపారు. నేటి యువత ఫ్యాషన్ దుస్తువుల కోసం నగరానికి వెళ్తున్నారు వారి ఫ్యాషన్ తగ్గట్టు ఇక్కడ అన్ని రకాలుగా లభించే విధంగా చూసుకోవాలని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, సీనియర్ నాయకులు గునిగంటి రాజు, ఉప్పల రాజయ్య,అందేయాదయ్యయాదవ్ గొల్లూరి భిక్షపతి వివిధ పార్టీల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు నిర్వాహకులు కొంగూరి అనిల్ నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహను శాలువాతో శాలువతో సత్కరించారు నిర్వాహకులు కొంగూరి అనిల్ మాట్లాడుతూ నారాయణపురం మండల పేద మధ్యతరగతి యువతకు హెూల్ సేల్ ధరకే నాణ్యమైన ఫ్యాషన్ దుస్తులను అందజేస్తానని తెలిపారు



## హస్తినాపురం టీచర్స్ కాలనీలో భువన డెవలపర్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన కార్పొరేటర్లు వెంకటేశ్వర రెడ్డి, లచ్చిరెడ్డి

ఎల్బీనగర్ 4 అక్టోబర్ హస్తినాపురం డివిజన్ టీచర్స్ కాలనీ పేస్ 3 లో నూతనంగా ఏర్పాటు చేసిన భువన డెవలపర్స్ కార్యాలయాన్ని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బి.యన్.రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, శ్రీ లీడ్ ఇండియా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంశీ, ఆర్కె ఇన్ఫ్రా డెవలపర్స్ ఎండి మద్ది రామకృష్ణారెడ్డి లు నిర్వాహకులు సీతారాంతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ హైదరాబాద్ నగర శివారులో రియల్ ఎస్టేట్ వ్యాపారం పెద్ద ఎత్తున పుంజుకుంటుందని, ప్లాటు కొనుగోలుదారులకు సరసమైన ధరలలో అన్ని అనుమతులతో కూడిన ప్లాట్లను విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువన డెవలపర్స్ కుటుంబ సభ్యులు, విజయ్ రాజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొప్పు సత్యనారాయణ కు నివాళులర్పించిన: మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

### - కొప్పు సత్యనారాయణ మృతి బాధాకరం: కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొప్పు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి , స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ,శుక్రవారం కొప్పు సత్యనారాయణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొప్పు సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటా ఆ ధైర్య పడవద్దని మనోధైర్యాన్ని అందించారు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, సీనియర్ నాయకులు శ్రీరాములు నరసింహ, గుండమల్ల సతీష్ ,పాశం రాము, బల్లెం రామస్వామి, రాసాల యాదయ్య సాగర్, వంగరి రఘుపతి, బాకారం నాగరాజు, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, వడ్డేపల్లి రాములు, నారాయణపురం గ్రామ ప్రజలు పలు పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సాగర్ హైవే నాగర్జున కాలనీలో శ్రీ విజన్ ఐ హాస్పిటల్ ప్రారంభం

ఎల్బీనగర్ 4 అక్టోబర్ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని సాగర్ జాతీయ రహదారి లో గల నాగార్జున కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విజన్ ఐ ఆస్పత్రిని నూతనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ మహేశ్వర్ రెడ్డి లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధునాతన పరికరాలతో లేజర్ విధానం ద్వారా కంటి ఆపరేషన్లు చేసి రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని యజమాన్యాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,ఆసుపత్రి యజమానులు పి. సుమంతు, గంగిడి విజయ రెడ్డి, గంగి రాజు, డాక్టర్ లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి లో రామ్ రాజ్ స్టోర్ ప్రారంభం

శంకర్‌పల్లి: అక్టోబర్ 04: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి సంగారెడ్డి రోడ్డులో శుక్రవారం 44వ రామ్ రాజ్ స్టోర్ ను సీనియర్ ప్రచారక్ కొరిగింజ రామచంద్రయ్య ప్రారంభించారు. శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ దీప ప్రజ్వలన చేశారు. బిల్డింగ్ యజమాని దారం లావణ్య రాఘవేందర్ షాపులో మొదటిగా వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పెద్ద పెద్ద సంస్థల వారు షాపింగ్ మాల్ లను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. షోరూమ్ యజమాని వంశీకృష్ణ గౌడ్, వైష్ణవి లను చైర్ పర్సన్ అభినందించారు. షాపు యజమాని వంశీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రామ్ రాజ్ స్టోర్ వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువరేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. షాపు యజమాని వివిధ పార్టీల నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్లు మురళి గౌడ్, సంజయ్ గౌడ్, అజయ్ గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## కంకణాల దశరథమ్మ మృతి బాధాకరం మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్

చింతపల్లి అక్టోబర్ 04 వార్త మిర్రర్ :

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి మాతృమూర్తి కంకణాల దశరథమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం గొల్లపల్లి గ్రామంలో దశరథమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దశరథమ్మ అంతక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

చందంపేట అక్టోబర్ 04 వార్త మిర్రర్ :

చందంపేట మండల పరిధిలోని అచ్చంపేట పట్టి గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్టు దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ చెప్పారు. వన్ స్టేట్ %-% వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు 30 శాఖలు 30 రకాలుగా సమాచారం సేకరించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి,అలా కాకుండా అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేస్తారు అని ఆయన అన్నారు. కుటుంబంలో సభ్యులు పెరిగినందున ప్రజలంతా కుటుంబ డిజిటల్ కార్డు కోసం వివరాలను నమోదు చేయించుకోవాలి. ఇందులో అవసరమైన మార్పుచేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చు అని వారు తెలిపారు. ఒక్క క్లిక్ తో కుటుంబ సమగ్ర సమాచారం ఉండాలన్న ఆలోచనతో ఈ విధానం తీసుకొచ్చాం అని ఆయన అన్నారు. ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి



నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బద్య నాయక్, మాజి ఎంపీపీ జాని యాదవ్,పార్టీ నాయకులు భరత్,యువజన విభాగ నాయకులు కిన్నెర హరికృష్ణ, వంశీ అయ్యగారు, తహసీల్దార్,మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, డిఎఫ్సీ అధికారుల బృందం పాల్గొన్నారు.

## జిల్లాలో 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

మిర్యాలగూడ , అక్టోబర్ 4:-( వార్త మిర్రర్)ం

ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను వచ్చే వారంలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, పౌరసరఫరాల, మార్కెటింగ్, సహకార శాఖ అధికారులు హాజరుకాగా వీడియో కాన్ఫరెన్స్ వివరాలను తహసిల్దార్ ఎన్.హరిబాబు వివరించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా 370 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేనున్నట్లు ఇందులో 175 ఐకేపి కేంద్రాలు 151 పిఎసిఎస్ కేంద్రాలు 19 రైతు సహకారంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఒకటి దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రం మరొకటి సన్న రకం దాన్యం కొనుగోలు కేంద్రం ఉంటుందని చెప్పినట్టు తెలిపారు గ్రేడ్ వన్ ధాన్యానికి రూ.2,320లు, సాదరణ రకంధాన్యానికి రూ.2,300లతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు చెప్పారు. వచ్చేవారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆ కేంద్రాల వద్ద మంచినీరు నీడ ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు అన్ని కేంద్రాల వద్ద జనుప సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి కేంద్రంలో 30 టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, అందుబాటులో ఉంచుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి ధాన్యం రాకుండా రాష్ట్ర జిల్లా సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. ధాన్యం అమ్ముకున్న రైతులకు వెంటనే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రతి రైతు తప్పనిసరిగా పాస్బుక్ ఆధార్ కార్డు ఖాతా నెంబరు ఇవ్వాలని సూచించారు కొనుగోలు కేంద్రాలపై గ్రామ స్థాయిలో కరపత్రాలు, పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించినట్టు చెప్పారు కొనుగోలు కేంద్రాలను సబ్ కలెక్టర్, ఎంపీడీఓలు తహసిల్దారులు పర్యవేక్షించనున్నట్లు తెలిపినట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వచ్చిన ధాన్యాన్ని ఏరోజుకారోజు ధాన్యం ఎగుమతి చేసుకునేలా మిల్లర్లు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్టు చెప్పారు. కార్యక్రమంలో డిఎస్పి కె.రాజ శేఖర్ రాజు, ఎడిఎ బి.దేవ్ సింగ్, మండల వ్యవసాయ అధికారులు సైదానాయక్, గుర్రం సరిత, ఏఈ వరలక్ష్మి, సిఐలు వీరబాబు నాగార్జున, కరుణాకర్, ఎస్ఐలు లోకేష్ కుమార్, కృష్ణయ్య, సహకార అధికారి కృష్ణ, పాల్గొన్నారు



## సచివాలయ నగర్ లోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఎల్బీనగర్ 4 అక్టోబర్ వనస్థలిపురం సచివాలయ నగర్ కాలనీ లోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. తిరుమల తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా ప్రారంభమైన వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారినిదర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం జ్యోతి ప్రజ్వలన,పురవీధులలో శేష వాహనంపై స్వామివారి తిరువీధి ఉత్సాహం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, అంకురారోపణం, నివేదన, తీర్థ ప్రసాదాల గోష్టి, పవళింపు సేవ తదితర పూజా కార్యక్రమాలను వేద పండితుల తో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కుటుంబ సమేతంగా హాజరైప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, కో చైర్మన్ కే ఎల్ గణపతి, వైస్ చైర్మన్ జగదీష్ కుమార్, కోశాధికారి శ్రీధర్, సహ కోశాధికారి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## 207 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ అక్టోబర్ 4:- (వార్త మిర్రర్) కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ వరమని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 207 కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, పద్మ, జవహర్, సాదత్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరు బాలు, పోడిల శ్రీనివాస్, తలకొప్పులా సైదులు, బసవయ్య గౌడ్, నరేందర్ గౌడ్, బెజ్జం సాయి, ఇజ్రాయిల్, శంకర్ రెడ్డి, బాసాని గిరి, బంటు లక్ష్మీనారాయణ, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మందమర్రి అక్టోబర్ 4: వార్త మిర్రర్ ప్రతినిధి

ఏరియాలో సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో అక్టోబర్ 12న నిర్వహించు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జిఎం జి దేవేందర్, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు దసరా ఉత్సవాల నిర్వహణకు శుక్రవారం ఏరియా జిఎం కార్యాలయం నిర్వహించిన సమావేశంలో నూతన దసరా ఉత్సవ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని, ఉత్సవాల్లో కార్మికులు వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో హాజరై, ఆనందంగా పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా వర్క్ షాప్ డివైజిఎం కృష్ణారెడ్డి, ఏరియా స్టోర్స్ డివైజిఎం పైడిశ్వర్, సివిల్ డివైజిఎం శ్రీనివాసులు, ఏఐటియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, నాయకులు ఆంటోని దినేష్ సింగరేణి అధికారులు పాల్గొన్నారు.



## ఓ. యూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ అక్టోబర్ 4 .....ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో హెచ్ ఓ డి విద్యాసాగర్ ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఎంతో అలరించాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసిన విద్యార్థులు, ప్రొఫెసర్లు పండుగ వాతావరణంలో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ప్రొఫెసర్ మల్లేశం, ప్రొ. మంగు, హెచ్ ఓ డి డా. విద్యాసాగర్ మాట్లాడుతూ తమ డిపార్ట్మెంట్ 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని పండుగలను ఘనంగా జరుపుకుంటున్నామని చెప్పారు. విద్యార్థినులు, ప్రొఫెసర్లు ఎంతో ఉత్సాహంగా భక్తి శ్రద్దలతో బతుకమ్మఆడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. శిరీష, సుశీల, శ్రీలత, డా. రమణారావు, డా. విజయేందర్ రెడ్డి, డా. యేసురత్నంతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## లాలాపేట్ మంజరి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 4 ...శరన్నవ రాత్రుల సందర్భంగా లాలాపేట్ లోని మంజరి హాస్పిటల్ యజమాని డా. ఆంజనేయులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, శషి, రాముకర్మ, బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించండి

మందమర్రి అక్టోబర్ 4: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉంటూ, ఇంటి తో పాటు చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పట్టణ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఊరు మందమర్రి గ్రామంలో పట్టణ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి నయీం మాట్లాడుతూ, పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా పట్టణ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రమేష్ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఆయన వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రజలందరు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ల కుండా, ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెడికల్ సిబ్బంది ఎన్ సుజాత, జి రాజేశ్వరి, ఎన్ జ్యోతి, జి పద్మ లు పాల్గొన్నారు.

# ఓడినప్పుడు తప్పిన లెక్కలు గెలిచాక సరి అవుతాయా

## ప్రధాన హామీలపై మొదటి సమావేశంలోనే ఒప్పందాలు చేసుకోవాలి

## కార్మిక శ్రేయస్సుకై దీర్ఘ కాలిక ఒప్పందాలు చేసుకోవాలి

## ఎస్సిడబ్ల్యూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు



మందమర్రి అక్టోబర్ 4: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో గెలిచిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు గత సంవత్సరం ప్రతిపక్షంగా ఉన్నప్పుడు యాజమాన్యం తప్పుడు లెక్కలు చెబుతుందని డిమాండ్ చేసి, నేడు గెలిచాక అవే లెక్కలు సరైన అంటూ వాల్ పోస్టర్లు వేస్తూ, దేనికైనా సిద్ధమని ప్రకటించడానికి ఏ విధంగా అర్థం చేసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ఏఐటియుసి ని ప్రశ్నించారు. శుక్రవారం సింగరేణి ఏరియాలోని కాసీపేట 2 గనిపై యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, కార్మికులను కలుసుకొని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం ప్రకటించిన లాభాలు సరిగ్గా లేవని, యాజమాన్యం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తే, ఏఐటియుసి నాయ కులు, భుజాలు తడుముకుంటూ, లెక్కలపై కరపత్రాలు విడుదల చేశారని ఎద్దేవా చేశారు. గెలవక ముందు తప్పుడు లాభాలని చెబుతూ, శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసి, తీరా గెలిచాక అవే లాభాలు సరైనవి మాట్లాడడం సరైనది కాదని హితవు పలికారు. ప్రభుత్వం ప్రకటించిన లాభాలు పన్నులు పోగా ప్రకటించడం జరిగిందని, దానికి స్థూల లాభాలు, ఇతర లాభాలంటూ కార్మికులను గందరగోళానికి గురి చేయడం సరి కాదన్నారు. యజమాన్యం ప్రతి సంవత్సరం లాభాల అనంతరం కరపత్రం విడుదల చేసిందని, ఈసారి సైతం గతంలో మాదిరి వచ్చిన లాభాలను, కార్మికులకు పంచే లాభాలు, ఎంత ఉత్పత్తి అంటూ కరపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. థర్మల్ విద్యుత్ తగ్గించాలని నిబంధన ఉన్న ఇప్పుడు కంపెనీ లాభాలను థర్మల్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడానికి డబ్బులు పక్కకు పెట్టడమంటే సింగరేణి నిధులను పక్కదారి మళ్లించడమేని ఆరోపించారు. సింగరేణికి రావాల్సిన బకాయిలపై దృష్టి పెట్టి, వాటిని తీసుకురావడం వలన సింగరేణిని బలోపేతం చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. గెలిచిన సంఘం కాలపరిమితి రెండు సంవత్సరాలేనని, అందుకే మొదటి స్ట్రక్చర్ సమావేశంలోనే అలవెన్స్ లపై ఐటి మాఫీ, సొంతింటి కల, మారు పేర్లు వంటి ఒప్పందాలతో పాటు కార్మికులు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా డిసిగ్నేషన్ మార్పు కోరుకుంటున్న జూనియర్ అకౌంటెంట్, శాంప్లింగ్ మజ్దూర్ ల డిసిగ్నేషన్లను అంశాలపై ఒప్పందం చేసుకోవాలన్నారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ అడ్డు పెట్టుకొని ప్రతిపక్ష యూనియన్ల గొంతు నొక్కే పనిచేయకుండా, ప్రతిపక్షాల సూచనలను, విమర్శలను అర్థం చేసుకొని యాజమాన్యంతో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో పలు దీర్ఘకాలిక ఒప్పందాలను కార్మికుల కొరకు ఒప్పందం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, గని పిట్ కార్యదర్శి బుద్ధ సురేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ధనిశెట్టి సురేష్, నాయకులు అనిల్, నాగ రాజు, ప్రశాంత్, రాజ్ కుమార్, విద్యాసాగర్, హనుమంతు, శివ, కనకం రమేష్, మహేష్, అల్లి రమేష్, మనోజ్, మహమ్మద్ ఆరిఫ్, బేతి భరత్, కలవల శ్రీనివాస్, అలవాల సంజీవ్ లు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతుల అవగాహన సదస్సు లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

## జిల్లా ఉద్యాన శాఖ,పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సదస్సు

## ఆయిల్ ఫామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు



దేవరకొండ అక్టోబర్ 04 వార్త మిర్రర్ ::రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామ పరిధిలో శుక్రవారం నాడు రైతు వేదికలో ఏర్పాటు చేసిన నల్గొండ జిల్లా ఆయిల్ పామ్ రైతుల అవగాహన సదస్సు ఉద్యాన శాఖ, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ను జిల్లా అధికారులు శాలువాతో సత్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అవకాశముందని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 25 సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. ఈ పంట దిగుబడిని మార్కెటింగ్ చేయడం కూడా ఎంతో సులభమని, ముందస్తుగానే ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు వచ్చి నిర్ణీత మద్దతు ధరకు కొనుగోలు చేసి తీసుకెళ్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టిసారించేలా చూడాలని ఉద్యాన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. త్వరలో రైతు రుణమాఫీ మరియు రైతు భరోసా నేరుగా రైతుల ఖాతాలో జమ అవుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మాజి ఎంపీపీ జాని యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్ నాయక్ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు రైతులు, హార్టికల్చర్ అధికారులు డి హెచ్ ఎస్ ఓ సాయిబాబా, ఏపీ డి శ్రీనివాస్, హెచ్ ఓ రవి నాయక్, నెట్ ఆఫ్ ఫామ్ కంపెనీ ఎల్లార్జిమెంట్ సుబ్బారావుకొండపల్లి హెచ్ఆర్ఎస్ కిరణ్ రాజా గౌడ్ పతాంజలి డీజిఎం యాదగిరి , అధికారులు అనంతరెడ్డి నరసింహ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా బతుకమ్మ నేపథ్యంలో అధికారులతో సమావేశమైన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 4... గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బతుకమ్మ, దసరా నవరాత్రుల సందర్భంగా శుక్రవారం డివిజన్లో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, పందిరులు, నీటి సౌకర్యాలు, భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన చోట్ల పోలీస్ సిబ్బంది, వాలంటీర్లను మోహరించనున్నట్లు తెలిపారు.బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అన్ని ప్రాంతాల్లో పండుగ ఉత్సాహంగా జరగడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు, అలాగే ప్రతి మండలంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఇక పండుగల సమయంలో అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి అపాయాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుభాష్, శానిటేషన్ డీ ఈ వెంకటేష్, ఇంజిరింగ్ డిప్యూటీ ఇంజనీర్ సువర్ణ, ఏ ఈ వేణు, ఎంటమాలజీ ఏ.ఈ రాజశేఖర్, ఎలక్ట్రికల్ ఏ ఈ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ నికిత, టిఎస్ఎస్ పిడిసిఎల్ మధుసూదన్, ఏస్ఎఫ్ఏ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

మట్టిమనిషి పాండురంగారావు




మిర్యాలగూడ, అక్టోబర్ :- 4 (వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా లో అతి పెద్ద అభివృద్ధి చెందుతున్న ప్రాంతం మిర్యాలగూడ. ప్రతి అభివృద్ధి వెనక అనేక విద్వ%శీ%సాలు ఉంటాయన్నారు. అందులో మిర్యాలగూడలో ప్రపంచం లోనే ఎక్కువ బియ్యం పరిశ్రమలు వున్న ప్రాంతం, చుట్టూ సున్నాపురాయి (సిమెంట్ ) పరిశ్రమలు,అత్యంత ప్రమాద క్యాన్సర్ కారకమైన క్రొమైట్ వ్యర్థాలు టన్నుల కొద్ది నిల్వ వున్నచోటు.మామూలుగానే ప్రజలు అనేక అనారోగ్య కారక జీవన శైలిని అలవర్చుకున్నారు.తినే ఆహారం అంతా కల్తీ -నఖిలి - రసయనాల మందులు నిండిన వి కావడం తో అనేక అనారోగ్య సమస్యలు. అందులో ప్రధాన మైన ది క్యాన్సర్. యాట వేలాది మంది క్యాన్సర్ కు బాధితులు అవుతున్నారు. వందల మంది మరణిస్తున్నారు.క్యాన్సర్ మరణాలకు అనేక కారణాలు వున్నా. ప్రధాన మైన కారణం వైద్యం అందుబాటులో లేకపోవడం.హైద్రాబాద్ కెళ్ళి అనేక వ్యయప్రయాసలు పడి బాగుచేయంచుకునే స్తోమత లేకపోవడం చేత మరణాల సంఖ్య పెరుగుతుంది.మిర్యాలగూడ ఎన్నోరకాలుగా అభివృద్ధి చెంది మరణాలకు కారణమవుతుంది.అట్టి మరణాలను నివారిం చడానికి మిర్యాలగూడ చుట్టూ 30 కిలోమీటర్ల పరిధిలో లక్షలాది మంది ప్రజల ఆరోగ్యాలు కాపాడటం, మరణాలు నివారించడం కోసం తక్షణమే అతి పెద్ద క్యాన్సర్ నివారణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. దీనికోసం మిర్యాలగూడలో ఖబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు.అందులో 626 గాని ఆలగడప లో వున్న 829, 833, 834 సర్వే నెంబర్లల్లో ఖబ్జదారులను ఖాళీ చేయించి క్యాన్సర్ ఆసువత్రి నిర్మించి ఈ ప్రాంత ప్రజలను కాపాడ వాల్సిందిగా ప్రజారోగ్య నిర్మాణానికి పునుకోవాల్సిందిగా కోరారు. శాశన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా మంత్రులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తంకు మార్రెడ్డి.శాసన మండలి సభ్యులు ఆరోగ్య శాఖా మంత్రి.దామోదర రాజనర్సింహా, ఆరోగ్య శాఖా కార్యదర్శి.లోకసభ సభ్యులు కూందురు రఘువీరరెడ్డి, శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డిలకు వినతిపత్రాలను పంపించానన్నారు. సమావేశం లోపూసపాటి గోపి,దారం లింగరాజు, జానీ, ఇంద్రపల్లి మహేష్ పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న(ఎన్నారై)మండల విశ్వనాథం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతిదిని అక్టోబర్ 04చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మండల విశ్వనాథం ( ఎన్నారై ) అండగా నిలిచారు.కరోనా లో ధనలక్ష్మి భర్త ఉడుగు కృష్ణ చనిపోయాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న భర్త చనిపోవడంతో ధనలక్ష్మి కుటుంబ పోషణ, కూతురు చదువు ఇబ్బందిగా మారింది.ధనలక్ష్మి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్న విశ్వనాథము ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.శుక్రవారం విశ్వనాథం పంపించిన 20 వేల రూపాయల నగదును విశ్వనాథం ట్రస్ట్ సభ్యులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ధనలక్ష్మి కూతురు చదువుకు తన వంతు సహకారం అందిస్తానని విశ్వనాథం తెలిపారు.ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబానికి చేయూత అందిస్తానని విశ్వనాథం అన్నారు.ఆర్థిక సహాయం అందించిన విశ్వనాథంను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వలికి దిలీప్,బట్ట పోతు వినోద్,సాతిరి విశ్వచందర్,అనుమాండ్ల ముఖేష్, తూర్పునూరు గిరి,సాతిరి రాజు,సుంకరి ఆకాష్, పాల్గొన్నారు



# నేనావత్ నందు లాల్ మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

చందంపేట అక్టోబర్ 04 వార్త మిర్రర్ :చందంపేట మండల పరిధిలోని తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన నేనావత్ నందు లాల్ మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 23వ వార్డులో ఫ్యామిలీ డిజిటల్ ఫోటో కార్డు సర్వేను పరిశీలించిన తహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ , అక్టోబర్ 4:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో ని అశోక్ నగర్, వాసవికాలనీ, సంతోష్ నగర్లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టును శుక్రవారం తహసీల్దార్ ఎన్.హరిబాబు పరిశీలించారు. వార్డులో మున్సిపల్ అధికారులు 6 బృందాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కుటుంబంలో ఎంతమంది అందరి పేర్లు నమోదు, లేని వారిని తొలగిస్తూ ఉన్నారు. నూతనంగా కుటుంబ సభ్యులను, కొత్త ఓటర్లను చేర్చాలని అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ ఎండీ.జాఫర్, జెఏఓ ధనుంజయలు పాల్గొన్నారు.



# ఆటో రిక్షా డ్రైవర్, ఓనర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి డిఎస్పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, అక్టోబర్ 4:- (వార్త మిర్రర్) ఆటో రిక్షా డ్రైవర్లు, ఓనర్లు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు కోరారు. శుక్రవారం ఆర్టీసి డిపోలో స్థానిక పోలీస్, ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందరికీ ట్రాఫిక్ నియమాలు గురించి వివరిస్తు ప్రజలకు ఇబ్బంది పెట్టకుండా ఆటోలు నడపాలని కోరారు. రోడ్లపై, బస్ స్టాండ్ లో ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపకుండా పక్కకు ఆపాలని కోరారు. బస్ స్టాండ్ ఇన్ గేట్ నుండి ఔట్ గేట్ నుండి లోపలికి ఆటోలు రాకుండా బస్ స్టాండ్ మధ్య గేట్ లో మాత్రమే ప్యాసింజర్స్ కోసం ఆపాలని కోరారు. ఆటోరిక్షాలలో ఓవర్ లోడ్ తగదని అన్నారు. సౌండ్ సిస్టమ్ ఉండవద్దని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ లు కోట కరుణాకర్, పి.నాగార్జున, టూ టౌన్ ఎస్ఐ రాంబాబు, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు, మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ జి.రాంమోహన్రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) డి.భారతిబాయి, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ యాదగిరి సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ జానకిరాంరెడ్డి పాల్గొన్నారు.



# శ్రీ వాసవి మాత ధనలక్ష్మి, శ్రీ రాజరాజేశ్వరి మాత అన్నపూర్ణ అలంకారలతో భక్తులకు దర్శనం

దేవరకొండ అక్టోబర్ 04 వార్త మిర్రర్ :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం నాడు శ్రీ వాసవి మాత ధనలక్ష్మి అలంకారంతోను శ్రీ రాజరాజేశ్వరి మాత అన్నపూర్ణ అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయంలో అమ్మవారికి ఉదయం 9 గంటలకు వాసవి మాత అభిషేకం 10.30 గంటలకు 108 మంది వాసవి మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. 11.30 నిమిషాలకు సహస్ర కుంకుమార్చన తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పురోహితులు మాట్లాడుతూ ఈ శరన్నవరాత్రులలో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల దుర్గతులను పోగొట్టి సద్గతులను ప్రసాదిస్తుందని దివ్య రూపిణీ అయిన దుర్గమ్మ దర్శనం సకల శ్రేయోధాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రచార కమిటీ చైర్మన్ రాచమల్ల వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు వనపర్తి మురళి స్వర్ణ వ్రత నిర్మాణ కమిటీ సభ్యులు విడియాల వెంకటేశ్వర్లు వనం వెంకటేశ్వర్లు కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహజం సముద్రాల చంద్రశేఖర్ బికుమాళ్ళ లక్ష్మీనారాయణ వాసవి మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల కచ్చిర్ (గ్రామ రెవిన్యూ కార్యాలయం) కబ్జాకోరుల పాలు కానుంది



తుక్కుగూడ వార్త మిర్రర్ అక్టోబర్ 4 : వందల సంవత్సరాలనుండి రావిరాల ప్రజలకు సేవలు అందించిన గ్రామ రెవెన్యూ ఆఫీస్ (కచ్చిర్ ) స్థలం పై భూకబ్జాదారుల కన్నుపడింది గత రెండు సంవత్సరాలనుండి రిజిస్ట్రేషన్లు సృష్టించి తప్పుడు పత్రాలతో కోర్టును తప్పుదారి పట్టించి కబ్జాకు యత్నం చేస్తున్నారు మొదటి రిజిస్ట్రేషన్ (మార్చ్ 30 తేది 2022 )మ్యాప్ లో ఆగ్నేయ భాగంలో గ్రామ రెవిన్యూ ఆఫీస్ ఉన్నదని చూపించారు చివరి రిజిస్ట్రేషన్ 17 - 02 - 2024 రిజిస్ట్రేషన్ మ్యాప్ లో గ్రామ రెవిన్యూ కార్యాలయం బిల్డింగ్ (కచ్చేర్ ) మరియు స్థలం గాయబ్ చేసి చూపించారు. మొదటి రిజిస్ట్రేషన్ లో ఉన్న స్థలం 426 గజాలు, చివరి రిజిస్ట్రేషన్ లో అమాంతంగా 656 గజాలకు పెంచారు.మ్యాపులలో ఎర్ర రంగు మార్కింగ్ చూడండి .గ్రామ ప్రజలార కచ్చిర్ స్థలం కాపాడుదాం కలసి రండి



## స్కేటింగ్ క్రీడోత్సవానికి కేఎల్ఆర్ కు ఆహ్వానం ఈనెల 7,8 న తుక్కుగూడ వెరిటేక్స్ డిస్ట్రిక్ట్ లో...

తుక్కుగూడ వార్త మిర్రర్ అక్టోబర్ 4 : తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కాంపిటేషన్ కు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు స్కేటింగ్ అసోసియేషన్. ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిసి ఈనెల 7 నుంచి ప్రారంభం కానున్న క్రీడోత్సవంలో భాగస్వామ్యం కావాలని క్రీడా ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... వచ్చే స్కేటర్స్ మరియు వారి తల్లిదండ్రులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ కాంపిటేషన్ ను వెరిటేక్స్ డిస్ట్రిక్ట్ వేదిక కానుంది. విశాలమైన రోడ్లపై చిన్నారులు పరుగులు తీయనున్నారు. ఈకార్యక్రమంలో కోచ్ లు యాదయ్య, శ్రీశైలం, శ్రీనివాస్, సత్యం సహా పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.



## మోత్కూర్ మండలంలో పలు నిరుపేద కుటుంబాలకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల అందజేసిన ఎం ఎల్ ఏ

మోత్కూరు వార్తా మిర్రర్ అక్టోబర్ 4 మోత్కూరు మండలంలోని ఇటీవల వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కొరకై తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వద్ద సీ ఎం ఆర్ ఎఫ్ నిధుల కొరకు అప్లై చేయుట కొరకై యూత్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్ బీసు శ్రవణ్ గౌడ్ ను సంప్రదించగా వెంటనే స్పందించి ఆసుపత్రి బిల్లులు సేకరించి స్థానిక తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కి అందించగా అట్టి బిల్లుల ద్వారా మంజూరు అయిన చెక్కులను ఈ రోజు ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం 200000 లక్షల రూపాయల చెక్కులను అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుజ్జం కవిత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి,గుజ్జం లక్ష్మీ నరసింహ రెడ్డి, సింగిల్విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ బోల్లెపల్లి వెంకటయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బలరాజ్, కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్,అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....!!!చెక్కుల వివరాలు కప్పా అనిత యకయ్య.. 60,000కాసర్ల దీపక్ రెడ్డి ...........27500జోగిణి శశికళ ...............60000ముప్ప ఉప్పల్ రెడ్డి ........10500చేలాగోల మధు .............18000 కప్పే సైదులు .................24000 మొత్తం..200000లిఅందచేశారు



## యాదాద్రి జిల్లా భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి నీ కలిసి వినతిపత్రం అందజేస్తున్న 55 61 వయస్సు మధ్య గల పూర్వ వి ఆర్ ఎ లు

**గత ప్రభుత్వం యొక్క అనాలోచిత నిర్ణయం వల్ల రోడ్డున పడ్డాం**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలనే చూడాలిని వినతి**

గత గత ప్రభుత్వం వి ఆర్ ఎ ల సర్దుబాటు కోసం ఇచ్చిన %+.ా% 81 ,85,98 వలన ప్రమోషన్ పొంది 55 %శీ% 61 వయస్సు మధ్య గల వృద్ధ లి వి ఆర్ ఎ కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం లో దాదాపు గా 2500 దళిత కుటుంబలు రోడ్డున పడ్డాయ్ , తక్కువ సర్వీస్ చేసి ,ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవి విరమణ పొందుతూ ఉన్న ఒక్క ఆర్థిక వనరు కొలిపోయి కుటుంబ పోషణ భారం అయ్యి తినడానికి తిండి లేక రోడ్డున పడ్డే పరిసితి ఏర్పడింది ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 600 మంది రిటర్మెంట్ అయ్యారు ఇంకా ఇతర సమస్యల తో కూడా బాధ పడుతున్నాం కావున మీరు మా యందు మానవీయ కోణంలో ఆలోచించి, మేము 100 ల సంవత్సరాలు గా గ్రామాల్లో చేస్తున్న వేట్టి చాకిరిని గుర్తించి గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయన్నీ రెవెన్యూ శాఖ మంత్రి గారి తో ఈ నెల 06 వ తేదీన జరిగే సమావేశంలో మా సమస్య గురించి వారికి వివరించి ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వందృష్టి కి తీసుకవెళ్లి తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటర్మెంట్ అవుతు రోడ్డున పడుతున్న 55 %శీ% 61 వయస్సు మధ్య గల పూర్వ వి ఆర్ ఎ 2500 ల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చేసి మా దళిత కుటుంబలకు న్యాయం జరిగే విధంగా చూడాలి అని 55 61 వయస్సు మధ్య గల పూర్వ లు భువనగిరి ఆర్ డి ఓ ని కలిసి వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో బి.సాయిలు, బి.వెంకటేష్ , ఊశయ్య, డి.వెంకటయ్య. దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# ఓయూలో వెస్ట్ జోన్ ఎన్ఎస్ ఎస్ ప్రీ ఆర్ డి ఎంపిక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 4 ...వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ ఆర్ డీ ఎంపికలు శు క్రవారం ఉదయం 9:00 గంటల నుండి హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఏ గ్రౌండ్స్‌లో జరిగాయి. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 50 మంది వాలంటీర్లు, ప్రొఫెసర్ జైశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి 9 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రిజిస్ట్రేషన్ల అనంతరం ప్రొ.నవీన్ సౌదా, ఓయూ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. హైదరాబాద్‌లోని ప్రాంతీయ డైరెక్టరేట్‌లోని యువజన అధికారి శ్రీ సైదా నాయక్ ఎంపిక మార్గదర్శకాల గురించి వాలంటీర్లకు దిశానిర్దేశం చేశారు. మొదటి రౌండ్‌లో ఎత్తును తనిఖీ చేశారు, తర్వాత రన్నింగ్, పరేడ్ ప్రాక్టీస్ చేశారు. చివరి రౌండ్ సాంస్కృతిక మరియు ఇంటర్వ్యూ. తెలంగాణ ప్రభుత్వ సచివాలయం రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ నుండి నర్సిమలు గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు. కళాశాలలు. శ్రీమతి అపర్ణ రాజాన్స్, సెయింట్ జోసెఫ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, డాక్టర్ శోభా రాణి, ప్రగతి మహావిద్యాలయం, డాక్టర్ రాధా రాని, వార్గల్, డాక్టర్ జగన్, జిడిసి మల్కాజిగిరి, డాక్టర్ జజ్జీశ్వర, తారా ప్రభుత్వ కళాశాల, డాక్టర్ జి.. భాస్కర్ రెడ్డి, జిడిసి గజ్వేల్, డాక్టర్ కె. వెంటటేశ్వరులు, నిజాం



కళాశాల, శ్రీ. బి. శ్రీధర్, అంబేద్కర్ కళాశాల మరియు డాక్టర్ ఎ. మీనా, పి.జేటి ఏయూ ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. చివరగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి మొత్తం ఆరుగురు వాలంటీర్లు, 3 స్త్రీలు మరియు 3 పురుషులు మరియు ప్రొఫెసర్ జైశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, రాజేంద్రనగర్, తెలంగాణా నుండి ఇద్దరు, 1 స్త్రీ మరియు 1 పురుషుడు ప్రీ ఆర్డీ పరేడ్ క్యాంప్‌కు ఎంపికయ్యారు.

# పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

**లేదంటే ఈనెల 20 నుండి నిరవధిక సమ్మె,యజమానులకు, అధికారులకు సమ్మె నోటీస్**

**సిఐటీయు నల్గొండ జిల్లా గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని, లేనియెడల ఈనెల 20 తరువాత ఏ రోజు నుండైనా నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు శుక్రవారం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ నల్గొండ పట్టణ జనరల్ బాడీ సమావేశం పద్మనగర్ మార్కండేయ గుడి దగ్గర గంజి నాగరాజు అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కనీస వేతనాల చట్టం పనిగంటలు బోనస్ ప్రమాదాల కు నష్టపరిహారం తదితర 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా పార్లమెంటులో ఆమోదించిందని ఆరోపించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ విధానం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను 70 ఏళ్ల కృషితో పెంచుకున్న ఆస్తులను ధ్వంసం చేయడానికి బరితెగించిందని అన్నారు. మార్పు చేసిన లేబర్ కోడ్ లా వలన వేతనాల పెంపు కోసం బెరసారాలాడే హక్కు కార్మిక వర్గం కోల్పోతుందని నూతనంగా యూనియన్లు ఏర్పాటు చేసుకోవడానికి కష్టతరమైన నిబంధనలు విధించి కార్మికులను కట్టు బానిసలుగా చేయాలని చూస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ పవర్లూమ్



కార్మికుల కూలిరేట్లు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. అగ్రిమెంట్ గడవు 2024 మార్చి 31 తో ముగిసినప్పటికీ యజమానుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో పలుమార్లు నోటీసు ఇచ్చి తప్పని పరిస్థితుల్లో అక్టోబర్ 20 తర్వాత ఏ రోజు నుండైనా సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి యూనియన్ జిల్లా అధ్యక్షులు పెండెం రాములు జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం పద్మనగర్ ఇండస్ట్రియల్ చర్లపల్లి ఏరియాలో అధ్యక్షులు గంజి నాగరాజు పెండెం బుచ్చి రాములు, చిట్టిపోలు వెంకటేశం కార్యదర్శులు సూరపల్లి భద్రయ్య దేవులపల్లి గిరిబాబు రమేష్ నిమ్మనకోటి సైదులు, ఎస్కే జానీ బిక్షపతి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ ఎప్పుడో అమలు చేస్తావ్ చంద్రబాబు

**కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ వ్యంగ్య విమర్శలు విశాఖపట్నం వార్త మిర్రర్**

**అమరావతి, పోలవరం విషయంలో బాబు కొంగ జపం**

**తిరుపతి లడ్డు కల్తీ నిజం, జంతు కొవ్వు అబద్ధంలి నాణ్యత లేకపోతే లడ్డు ధర ఎందుకు పెంచాలి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపి వేయడానికి ప్రయత్నించాలి**

**కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ కూడా ఓడి పోతుంద**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు అమలు చేయలేదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ ప్రశ్నించారు. ఆయన విశాఖపట్నం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శు క్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు చేస్తామని ప్రకటన చేశారని గుర్తు చేశారు. కానీ మూడు నెలలు కావస్తున్నా ఉచిత బస్సు ఇంకా రాలేదని మండి పడ్డారు. సూపర్ సిక్స్ పథకాలలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేదన్నారు. దమ్ముంటే తెలంగాణ, కర్నాటక మాదిరిగా పథకాలు అమలు చేయాలని కోరారు. అమరావతి, పోలవరం విషయంలో కొంగ జపం చేస్తున్నారని, నిజాయితీగా రాష్ట్ర రాజధాని త్వరగా నిర్మించాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 30 వేల కోట్లు దేనికి ఖర్చు చేశారని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం రాజకీయ పార్టీలు, కాంట్రాక్టర్లకు మాత్రమే వరంగా మారిందన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు మాదిరిగా పోలవరం మీద కూడా విచారణ చేయించాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కయినా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కేంద్రం కుట్ర పన్ని ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. సిఎం చంద్రబాబునాయుడు వల్లనే ప్రైవేటీకరణ ఆగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం హర్యానా ఎన్నికల తర్వాత ఎప్పుడైనా కూలిపోతుందన్నారు. కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ కూడా ఓడిపోతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు అంత




అదృష్టవంతుడు వేరొకరు లేరని అభివర్ణించారు. కేంద్రంలో ఆయనకు అన్ని అవకాశాలు కలిసి వచ్చాయని,ఈ మంచి అవకాశాన్ని జారవిడచకుండా అవకాశం తీసుకుని నిజాయితీగా రాష్ట్రానికి రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు.దేశంలో నిరుద్యోగం, ఆకలి, పన్నులుపెరుగుతున్నాయన్నారు. వాటి నిర్మూలన పక్కన పెట్టి రాజకీయంగా తిరుపతి లడ్డూ వివాదం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కల్తీ నిజం, జంతు కొవ్వు అబద్ధమన్నారు. తాను కూడా నెయ్యి పరిశీలించానన్నారు. నెయ్యి గడ్డ కట్టకుండా నూనె మాదిరిగా వుందన్నారు. అక్కడి సిబ్బంది అందరూ బ్రాహ్మణులు ఉన్నారన్నారు. లడ్డూ ధర 20 నుంచి 50 రూపాయలకు పెరిగిందన్నారు. లడ్డూ నాణ్యత తగ్గిందన్నారు. సిఎం చంద్ర బాబు నాయుడు స్థాయి మరిచి మాట్లాడారన్నారు. కోట్లాది భక్తులు విశ్వసిస్తున్న వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతిని బీజేపీ, జనసేన పార్టీలు తిరుపతి కి నష్టం చేస్తున్నాయన్నారు.తిరుమల పవిత్ర కాపాడాలన్నారు. నెయ్యి ధర 700 రూపాయలు వుంటే 315 కి నాణ్యమైన నెయ్యి ఎట్లా వస్తుందని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ప్రసంగము బాధ కలిగించిందన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతున్నా తమకు రాష్ట్రంలో సరైన చర్మిష ఉన్న నాయకులు లేరని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గార సూర్యారావు పాల్గొన్నారు.



## కేజీహెచ్ లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

విశాఖపట్నం వార్త మిర్రర్ వన్ స్టాప్ సెంటర్, చిన్నపిల్లల వార్డు సందర్శనఖైదీల చికిత్స కోసం కేటాయించిన బెడ్ల వివరాలపై స్థానిక కేజీహెచ్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు చేశారు. శుక్రవారం సాయంత్రం కేజీహెచ్ కు వెళ్లిన ఆయన ముందుగా వన్ స్టాప్ సెంటర్ను సందర్శించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఉద్యోగుల విధి నిర్వహణ, సిబ్బంది జీతభత్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నపిల్లల వార్డును సందర్శించి అక్కడ పరిస్థితులను గమనించారు. ఆధునికీకరణ, ఇతర పనుల గురించి కేజీహెచ్ సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులతో మాట్లాడారు. ఇటీవల కేంద్ర కారాగారం సందర్శనలో ఖైదీలకు కేటాయించిన బెడ్లు సరిపోవటం లేదని అక్కడి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో ఆ విషయమై కేజీహెచ్ అధికారులను ఆరా తీశారు. రాజేంద్రప్రసాద్ వార్డులో ఇప్పుడున్న బెడ్ల సంఖ్యను పెంచాలని, ఖైదీలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ వార్డుల్లో తిరిగిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. వైద్యసేవల విస్తరణ, వసతుల కల్పన, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కేజీహెచ్ వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు. పర్యటనలో ఆయన వెంట కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఐసీడీఎస్ పీడీ జయదేవి, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాయుడు, ఇతర అధికారులు, కేజీహెచ్ వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.



## ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియంను ప్రారంభోత్సవం చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 04 క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, అన్నారు. శు క్రవారంచౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ దేవస్థానం కు ఎదురుగా ఉన్న హెచ్ఎండి వెంచర్ పక్కన శుక్రవారం ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియంను చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా బాక్స్ క్రికెట్ స్టేడియం ను నిర్మించిన ప్రొప్రైటర్ చెరుకు రాకేష్ గౌడునుఅభినందించారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, తాడూరి పరమేష్ గౌడ్, అంతటి బాలరాజు గౌడ్, గోశిక కరుణాకర్, జ్ఞానేశ్వర్, మునుకుంట్లసత్యనారాయణ గౌడ్, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.